ఓటరుగా నమోదు చేసుకోవాలి

- అచ్చంపేట ఆర్డీవో మాధవి

అచ్చంపేట రూరల్, ఏప్రిల్ 10 : పార్లమెంట్ ఎన్నికల్లో ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఈనెల 15వ తేదీ వరకు గడువు ఉందని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, అచ్చంపేట ఆర్డీవో మాధవి తెలిపారు. బుధవారం ఆర్డీవో కార్యాలయం రూట్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనవరి 2024 నాటికి 18ఏండ్లు నిండిన యువతీ, యువకులు ఫారం-6 ద్వారా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామ స్థాయిలో బూత్ లెవల్ అధికారులు(బీఎల్‌వో), మండల స్థాయిలో తాసీల్దార్, డివిజన్ స్థాయిలో ఆర్డీవో కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా

- నాగర్‌కర్నూల్ బీజేపీ ఎంపీ అభ్యర్థి భరత్‌కుమార్



కొట్రలో ప్రచారం చేస్తున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్

వెల్దండ, ఏప్రిల్ 10 : కల్వకుర్తి ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని బీజేపీ ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ అన్నారు. బుధవారం వెల్దండ మండలం కొట్ర, పోతెపల్లి, ఎంజీతండా, చెదురుపల్లి గ్రామాల్లో జాతీయ కమిషన్ మాజీ మెంబర్ ఆచారితో కలిసి ఆయన ప్రచారంలో పాల్గొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో తనను గెలిపిస్తే జిల్లాను నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతానన్నారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్‌రెడ్డి, బాలాస్వామి, మోహన్‌రెడ్డి, జంగయ్య తదితరులు ఉన్నారు.

సదరం క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 10 : జిల్లాలో దివ్యాంగులు నూతన, రెన్యూవల్ సదరం సర్టిఫికెట్లు పొందేందుకు సదరం క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి చిన్న ఓబులేషు బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. స్లాట్ బుకింగ్ చేసుకున్న వారు బుకింగ్ ఆధారంగా నాగర్‌కర్నూల్ జనరల్ దవాఖానలో నిర్వహించే సదరం క్యాంప్‌నకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. శారీరక వికలాంగులకు 15, 22 తేదీల్లో, వినికిడిలోపం గల వారికి 19, 26న, కంటిచూపులోపం గల వారికి 22న సదరం క్యాంప్ ఉంటుందన్నారు. స్లాట్ బుక్ చేసుకున్న రసీదుతోపాటు మీసేవలో ఇచ్చిన పాస్‌పోర్టుసైజు ఫొటో, ఆధార్‌కార్డు జిరాక్స్, ఇదివరకు మీరు ప్రభుత్వ దవాఖానలో చూయించుకున్న మెడికల్ రిపోర్టు, ఎక్స్‌రే, స్కానింగ్ రిపోర్టుతో క్యాంప్‌నకు హాజరు కావాలని సూచించారు.

అందరూ కలిసి మెలిసి ఉండాలి

- కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

కొట్రలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే, జెడ్పీ వైస్‌చైర్మన్

వెల్దండ, ఏప్రిల్ 10 : కులమతాలకతీతంగా అందరూ కలిసిమెలిసి ఉండాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్ అన్నారు. వెల్దండ మండల కొట్రలో బుధవారం రాత్రి రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా ముస్లింలకు కొట్ర గ్రామ సేవా సమితి అధ్యక్షుడు, కాంగ్రెస్ యువ నేత రవీందర్‌రావు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ముస్లింల ఉపవాస దీక్షలు విరమింపజేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

వంగూరు, ఏప్రిల్ 10 : మండల మహిళా సంఘం(ఐకేపీ) ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని నిజాంబాద్, స్వారెడ్డిపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏపీఎం చంద్రయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ యాసంగిలో సాగు చేసిన వరి ధాన్యాన్ని రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని, దళారులకు విక్రయించి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో మహిళా సంఘం గ్రామ అధ్యక్షురాలు కళమ్మ, కార్యదర్శి నిర్మలమ్మ, కోశాధికారి నాగమణి పాల్గొన్నారు.

ముగిసిన ఉగాది మహోత్సవాలు

హోమం చేస్తున్న అర్చకులు

శ్రీశైలం, ఏప్రిల్ 10 - శ్రీశైల మహాక్షేత్రంలో ఉగాది మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఐదవరోజు బుధవారం శ్రీచండీశ్వరస్వామికి షోడశోపచార క్రతువులు చేసిన అనంతరం ఈవో పెద్దిరాజు ఆధ్వర్యంలో పూర్ణాహుతి, త్రిశూలస్నానం ఆలయ పుష్కరిణిలో వైదిక శాస్త్రోక్త అవబృదస్నానం, వసంతోత్సవాన్ని నిర్వహించారు. అవబృదంలో భాగంగా చండీశ్వరున్ని ఆలయ మాఢవీధులలో ప్రదక్షిణ చేసి మల్లికాగుండం వద్దకు వేదమంత్రాలతో పంచామృతాలు శుద్ధజలాలతో సహస్రధార చక్రస్నానం చేయించారు. అనంతరం స్వామివారిని తలపై ధరించి పుణ్యస్నాన కార్యక్రమం వైభవంగా జరిపించారు. సాయంత్రం స్వామిఅమ్మవార్లకు అశ్వవాహనసేవతోపాటు శ్రీభ్రమరాంబదేవి అమ్మవారి నిజరూపాలంకరణ తో భక్తులకు దర్శనమిచ్చింది. ఉగాది మహోత్సవాలు ముగిసినట్లుగా ఈవో పెద్దిరాజు తెలిపారు.

సేవలు అభినందనీయం..

ఉగాది మహోత్సవాలకు దుర ప్రాంతాల నుంచి కాలినడకతో వచ్చిన యాత్రికులకు మోకాళ్ల నుంచి అరికాలు వరకు తైలాన్ని మర్దనా చేస్తూ నిరంతర సేవలందించిన శ్రీ భ్రమరాంబికా సేవాసమితి నిర్వాహకురాలు మహాలక్ష్మిని ఈవో పెద్దిరాజు తోపాటు ఉన్నతాధికారులు అభినందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311823-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

నేడు ఈద్-ఉల్-ఫితర్

నాగర్‌కర్నూల్‌లో ప్రత్యేక ప్రార్థనలకు ముస్తాబైన ఈద్గా

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 10 : ముస్లింల పవిత్ర రంజాన్ మాసం బుధవారం సాయంత్రం నెలవంక కనిపించడంతో ముగిసింది. గురువారం రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గాల వద్ద ఏర్పాట్లు చేపట్టినట్లు ముస్లిం మతపెద్దలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డు వద్ద గల ఈద్గా వద్ద మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఎండ వేడిని తట్టుకునేలా షామియానాలు, ఇతర వసతులు కల్పించారు. అదేవిధంగా నాగర్‌కర్నూల్ మండలంలోని కుమ్మెర, తూడుకుర్తి, పెద్దాపూర్ తదితర గ్రామాల్లో ఈద్గాలను ముస్తాబు చేశారు.

అన్ని ఏర్పాట్లు చేయాలి..

అచ్చంపేట రూరల్, ఏప్రిల్ 10 : రంజాన్ సందర్భంగా సామూహిక ప్రార్థనలు చేసే ఈద్గా స్థలాన్ని అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ నర్సింహ్మగౌడ్ మైనార్టీ నాయకులతో కలిసి బుధవారం పరిశీలించారు. ముస్లింలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎండలను దృష్టిలో ఉంచుకొని సామూహిక ప్రార్థన స్థలంలో తాగునీరు, షామియానాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గురువారం రంజాన్ వేడుకలకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షుడు సిద్ధిఖీ, నాయకులు మోయిజ్, అన్వర్‌ఖాన్, షకీల్, శంశొద్దీన్, ఖ్వాజా, ఖలీల్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేడుకలకు ఈద్గాలు ముస్తాబు..

కొల్లాపూర్, ఏప్రిల్ 10 : రంజాన్ పండుగ సందర్భంగా బుధవారం కొల్లాపూర్ పట్టణ శివారులోని ఈద్గాను ముస్తాబు చేశారు. ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రార్థనలు చేసే నిమిత్తం ఎండ తీవ్రత దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ అధికారులు నీడ కోసం చలువ పందిళ్లు (టెంట్లు) ఏర్పాటు చేశారు. ఈద్గా వద్ద ముస్లింలు ప్రార్థనలు చేసేందుకు స్థలం లేక ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో గత ఏడాది అప్పటి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి తన నిధుల నుంచి ప్లాట్‌ఫాం నిర్మించడంతో కొంత వరకు ఇబ్బందులు తీరాయి. ఇదిలా ఉండగా మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

కొల్లాపూర్‌లో ఈద్గా వద్ద ఏర్పాట్లు చేస్తున్న మున్సిపల్ అధికారులు, సిబ్బంది

ముగిసిన నాటక ప్రదర్శన

బల్మూరు, ఏప్రిల్ 10 : ఉగాది సందర్భంగా మండలంలోని తుమ్మెన్‌పేట, అనంతవరం గ్రామాల్లో చిడుతల రామాయణం, యక్షగానం నాటక ప్రదర్శనలు బుధవారం ముగిశాయి. కళాకారులు కృష్ణయ్య, బాలయ్య, లక్ష్మయ్య, సత్యం, వెంకట్‌స్వామి, మశన్న, ఎర్రయ్య, రామస్వామి, రాములు, బుగ్గయ్య, తదితరులను ఆయా గ్రామాల ప్రజలు సన్మానించారు.

మైనింగ్ తవ్వకాలను నిలిపివేయాలి

బల్మూరు, ఏప్రిల్ 10 : మండలంలోని మైలారంలో మైనింగ్ తవ్వకాలను నిలిపివేయాలని గ్రామస్తులు బుధవారం తాసీల్దార్ శైలేంద్రకుమార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. మైనింగ్ పనులు చేస్తే గ్రామంలోని ప్రజలు అన్ని విధాలా ఇబ్బందులు పడుతున్నటు తెలిపారు. తవ్వకాలను నిలిపివేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కొల్లాపూర్, ఏప్రిల్ 10 : కొల్లాపూర్ పట్టణానికి చెందిన బోయ బిచ్చయ్యనాయుడు బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు బిచ్చయ్యనాయుడు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు కట్టా శ్రీనివాసులు, చిలుక వెంకటస్వామిగౌడ్, సలీం తదితరులు ఉన్నారు.

గుడుంబా తయారీ స్థావరాలపై దాడులు

వెల్దండ, ఏప్రిల్ 10 : వెల్దండ మండలంలో గుడుంబా తయారీ స్థావరాలపై టాస్‌ఫోర్స్ ఎక్సైజ్, వెల్దండ పోలీసులు సంయుక్తంగా బుధవారం దాడులు నిర్వహించారు. వెల్దండ మండలం దుబ్బతండా, దూద్యానాయక్‌తండా, రావిచెట్టుబావి తండా, పోచమ్మగడ్డతండాలో వారు దాడులు నిర్వహించి 1400 లీటర్ల బెల్లం పానకం పారబోశారు. అదేవిధంగా 12లీటర్ల నాటు సారా, 60 కేజీల బెల్లం, 10 కేజీల పట్టికను స్వాధీనం చేసుకొని నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.

ఉత్సాహంగా బండలాగుడు పోటీలు

లింగాల, ఏప్రిల్ 10 : మండలంలోని ధారారంలో ఉగాదిని పురస్కరించుకొని బుధవారం రైతు కమిటీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లాలోని ఆయా గ్రామాలు, మండలాల నుంచి 23జతల వృషభరాజములు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. అమ్రాబాద్ మండలం వెలుమపల్లికి చెందిన కడారి బాలయ్య వృషభరాజాలు మొదటి బహుమతి రూ.20వేలు, రెండో బహుమతి రూ.15వేలు గాలేటి నారాయణస్వామి లింగాల, మూడవ బహుమతి రూ.10వేలు బైకని సైదులు, గడ్డి కాశీం లింగాల, నాల్గోవ బహుమతి రూ.8వేలు పెద్ద బాలయ్య, ఐదో బహుమతి రూ.5,116వేలు ఎండీ బురాన్‌పాష బల్మూరు మండలం పొలిశెట్టిపల్లి గెలుపొందారు. దాతలు శ్రీనివాసులు, హన్మంత్‌రెడ్డి, శేషయ్య, శంకర్‌రాథోడ్, అశోక్‌రెడ్డి సహకారంతో బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు రవి, చంటి, శ్రీశైలం, సాయికిరణ్ పాల్గొన్నారు.

బండలాగుతున్న వృషభరాజములు

సుదర్శన చక్రానికి ప్రత్యేక పూజలు

ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు

అచ్చంపేట టౌన్, ఏప్రిల్ 10 : పట్టణంలోని సుదర్శన చక్రానికి బుధవారం ప్రత్యేక పూజలు చేసినట్లు గోనబోయినపల్లి ఆలయ ధర్మకర్త నీల నాగభూషణం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదర్శన చక్రానికి ఎంతో విశిష్టత ఉందన్నారు. పట్టణంలోని పురవీధుల గుండా భజనతో వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం వరకు భక్తిశ్రద్ధలతో తీసుకొచ్చి విశేష పూజలు చేశారు. ఈనెల 15న గోనబోయినపల్లిలో పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రతిష్ఠిస్తారని ధర్మకర్త తెలిపారు.

పోరాట యోధురాలు విమల

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 10 : మహిళల హక్కుల కోసం సామాజికంగా, రాజకీయంగా వారి హక్కులపై పోరాటం చేసిన యోధురాలు విమల రణదీవే అని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు అన్నారు. విమల జయంతి సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఏప్రిల్ మాసం మహానుభావులు జన్మించిన నెలగా చెప్పారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, అశోక్ పాల్గొన్నారు.

ఆశవర్కర్లపై వేధింపులు సరికాదు

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 10 : ఆశ వర్కర్లపై గ్రామాల్లో రాజకీయ నాయకులు వేధింపులకు పాల్పడడం సరికాదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు అన్నారు. బుధవారం డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్‌కు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం మారిన తర్వాత గ్రామాల్లో ఆశవర్కర్లపై రాజకీయ వేధింపులు పెరిగాయని, దీంతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు.

తాగునీటి సమస్య రానీయొద్దు

- పాఠశాలల్లో మౌలిక వసతులు తప్పనిసరి
- ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలి
- వీసీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 10 : తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. తాగునీరు, ధాన్యం కొనుగోలు, పాఠశాల మౌలిక వసతుల కల్పన, వేసవి జాగ్రత్తలపై జిల్లాల కలెక్టర్లతో ఆమె బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత కలెక్టరేట్ నుంచి కలెక్టర్ ఉదయ్‌కుమార్, అదనపు కలెక్టర్లు కుమార్‌దీపక్, సీతారామరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి జిల్లాలోని చేపడుతున్న పనుల వివరాలను వెల్లడించారు. జిల్లాలోని 20 మండలాలు, 461 గ్రామపంచాయతీలు, నాలుగు మున్సిపాలిటీల్లో తాగునీటి కొరత లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామన్నారు. అంతేకాకుండా నీటి సరఫరాకు ఆటంకాలు ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు చేపడుతున్నామని, అవసరమైన చోట బోరుమోటర్లు, చేతిపంపులు, ఇతర తాగునీటి వనరులకు మరమ్మతు పనులు చేయిస్తున్నామన్నారు. నివాస ప్రాంతాలకు నీటి సరఫరా కోసం వ్యవసాయ బోరుబావులను అద్దెకు తీసుకోవడం జరిగిందన్నారు. ఇంట్రా విలేజ్, పైప్ లైన్, వాటర్ పంపింగ్ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించామన్నారు.

అధికారులతో సమీక్ష..

అనంతరం అధికారులతో ఆయన సమీక్షించారు. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బ వల్ల ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని, ఉపాధి హామీ పనులను ఉదయం వేళ నిర్వహించాలన్నారు. కూలీలకు అవసరమైన నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలన్నారు. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ప్రథమ చికిత్స కిట్లతోపాటు సైలెన్సు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. మందులు, అంబులెన్సులతో వైద్యబృందాలు సిద్ధంగా ఉండేలా డీఎంహెచ్‌వోకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీటి సౌకర్యం, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకురావడం, అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదుల మైనర్, మేజర్ మరమ్మతులు, విద్యుత్ సౌకర్యం వంటి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. జిల్లావ్యాప్తంగా 199 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, లక్షా 10మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు అంచనా ఉందన్నారు. 27లక్షల 50వేల గన్నీ బ్యాగులకు గానూ జిల్లాలో 23లక్షల 72,500 గన్నీ బ్యాగులు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలన్నారు. వీసీలో డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్, డీఈవో గోవిందరాజులు, డీఎస్‌వో స్వామికుమార్, సివిల్ సప్లయ్ డీఎం బాలరాజు, డీఆర్‌డీఏ చిన్న ఓబులేషు, డీపీవో కృష్ణ, మార్కెటింగ్ అధికారి బాలామణి, మిషన్ భగీరథ ఈఈలు శ్రీధర్‌రావు, సుధాకర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలి

- కలెక్టర్ ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 10 : ముస్లింలు రంజాన్ పండుగను ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలని కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. గురువారం రంజాన్(ఈద్ -ఉల్-ఫితర్) సందర్భంగా ముస్లింలకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. 30రోజులపాటు కఠోర ఉపవాసదీక్షలు ఆచరించిన విధంగానే రంజాన్ పర్వదినాన ఈద్గాలో ప్రార్థనలు చేసుకోవాలని సూచించారు. సర్వ మానవాళి సమానత్వాన్ని చాటుతూ, దాతృత్వాన్ని అలవర్చే రంజాన్ పండుగ వేళ ఇస్లాంను గౌరవించే ప్రతిఒక్కరి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

ఆలిండియా సైనిక్ స్కూల్‌కు ఎంపిక

ఆలిండియా సైనిక్ స్కూల్‌కు ఎంపికైన అక్షిత్

అచ్చంపేట రూరల్, ఏప్రిల్ 10 : ఆలిండియా సైనిక్ స్కూల్‌కు అచ్చంపేట మండలం అంకిరోనిపల్లికి చెందిన విద్యార్థి నేనావత్ అక్షిత్ ఎంపియ్యాడు. ప్రవేశ పరీక్ష ఫలితాలు మంగళవారం వెలువడగా, గుజరాత్ రాష్ట్రంలోని బాలచడిలో 6వ తరగతి చదివేందుకు సీటు సాధించారని విద్యార్థి తండ్రి రాంలాల్ తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి రాకేశ్‌నాయక్ విద్యార్థిని అభినందించారు.

ఆస్తి పన్ను చెల్లించండి

కొల్లాపూర్, ఏప్రిల్ 10 : 2024-25 ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్ను ఈనెల 30వ తేదీలోగా చెల్లించి 5శాతం రాయితీని పొందండని కొల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసన్ బుధవారం ప్రకటనలో తెలిపారు. పన్నులు సకాలంలో చెల్లించి, పట్టణాభివృద్ధికి తోడ్పాటును అందించాలని పేర్కొన్నారు. మీ ఇంటి పన్నును సమీపంలో ఉన్న ఆన్‌లైన్‌లోనూ చెల్లించే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు.

కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

కల్వకుర్తి రూరల్, ఏప్రిల్ 10 : గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనుల వద్ద కూలీలకు తగిన సౌకర్యాలు కల్పించాలని డీఆర్డీవో ఓబులేశం సూచించారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఈజీఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి దృష్ట్యా ఈజీఎస్ కూలీలకు పని జరిగే ప్రదేశాల వద్ద నీటి సౌకర్యం, టెంట్లు తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట్రాములుతో పాటు సిబ్బంది ఉన్నారు.

రూ.2లక్షల రుణమాఫీ చేయాలి

చారకొండ, ఏప్రిల్ 10: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటినీ తక్షణమే అమలు చేసి రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ జిల్లా నేత, శిరసనగండ్ల మాజీ సర్పంచ్ యాతం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల ముందు సాధ్యంకాని హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలలు దాటినా ఆ హామీలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. రైతులు పండించిన ధాన్యానికి రూ.500 బోనస్‌తోపాటు రైతుబంధు, కౌలు రైతులకు ఇస్తామన్న రూ.15వేలు చెల్లించాలన్నారు. పంట నష్ట పోయిన రైతులకు ఎకరాకు రూ. 25వేలు, అదేవిధంగా చనిపోయిన రైతుల కుటుంబాలకు రూ.20లక్షలు పరిహారం అందించాలని కోరారు.

చెంచు విద్యార్థులకు దుస్తుల వితరణ

చెంచు విద్యార్థులతో యువకుడు రాజు

అచ్చంపేట రూరల్, ఏప్రిల్ 10 : అచ్చంపేట వనవాసీ కల్యాణ పరిషత్‌లో చదువుకునే పేద చెంచు విద్యార్థులకు అచ్చంపేటకు చెందిన ఎస్.రాజు అనే యువకుడు తాత,నాయనమ్మల జ్ఞాపకార్థకంగా 40మందికి 3జతల దుస్తులు వితరణ చేసి భోజనం ఏర్పాటు చేశారు. అంతేకాకుండా 10క్వింటళ్ల సన్న బియాన్ని నిర్వాహకులకు అందించారు.

క్రీడా సామగ్రి పంపిణీ

క్రీడా సామగ్రి పంపిణీ చేస్తున్న యువజన సంఘం నాయకుడు

కల్వకుర్తి, ఏప్రిల్ 10 : మండలంలోని ఎలికట్టలో బుధవారం మన సేవా సమితి ఆధ్వర్యంలో క్రీడాకారులకు వాలీబాల్‌తోపాటు నెట్ తదితర వస్తువులను యువజన సంఘాల సేవా సమితి జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్ క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మన సేవా సమితి సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, సైదులు, రవీందర్, పవన్, బాలాగౌడ్, ప్రవీణ్, కంఠం, జ్ఞానేశ్వర్‌రెడ్డి, విఘ్నేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతుకు నష్ట పరిహారం చెక్కు అందజేత

అచ్చంపేట రూరల్, ఏప్రిల్ 10 : మండలంలోని గుంపన్‌పల్లికి చెందిన మూడవత్ డాక్యకు చెందిన ఆవును చిరుతపులి దాడి చేసి చంపేసింది. బాధిత రైతు అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఉన్నాతాధికారులకు నివేదిక అందించగా వారు అటవీశాఖ ద్వారా నష్ట పరిహారంగా రూ.13,000 వేలు చెక్కు బాధిత రైతుకు అందజేశారు. కార్యక్రమంలో అచ్చంపేట ఇన్‌చార్జి రెయింజ్ అధికారి వీరేశ్, డీఆర్‌వో సాధిక్, ఎఫ్‌బీవో చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 10 : మండలంలోని చంద్రకళ గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను ఏపీవో మంజుల బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్నాయని కూలీలు ఉదయం వేళల్లో పనులు చేపట్టాలని సూచించారు. గ్రామంలో ఉపాధిహామీ పథకం కింద మంజూరైన వాలు కట్టలు, ఫీడర్ ఛానల్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు. కూలి డబ్బులు కూడా త్వరలో కూలీల ఖాతాల్లో జమ చేస్తామన్నారు. కొత్తగా పనులు చేపట్టేందుకు గ్రామసభ ఏర్పాటు చేస